క్లుప్తంగా

బలగం సినిమా గుర్తొస్తోంది

రాజాపూర్: గ్రామాల్లో బొడ్రాయి పండుగలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవడం ఎంతో సంతోషకరమైన విషయమని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. కుటుంబ సభ్యులు బంధువులు ఇంటి ఆడపడచులతో కలిసి నిర్వహించుకుంటుంటే బలగం సినిమా గుర్తు వస్తోందని అన్నారు. ఖానాపూర్‌లో నిర్వహిస్తున్న బొడ్రాయి ప్రతిష్ఠ కార్యక్రమంలో ఆయన పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ యాదమ్మ, ఎంపీపీ సుశీల, నాయకులు శేఖర్‌గౌడ్, డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, శ్రీశైలంయాదవ్, వెంకట్‌రెడ్డి, రమేష్‌నాయక్ పాల్గొన్నారు.

రాంరెడ్డి సేవలు ప్రశంసనీయం

జడ్చర్ల: ప్రభుత్వ వైద్యులుగా డాక్టర్ రాంరెడ్డి ప్రజలకు అందుబాటులో ఉంటూ నిర్విరామంగా సేవలు అందిచడం ప్రశంసనీయమని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సి.లక్ష్మారెడ్డి తెలిపారు. శనివారం స్థానిక ఫంక్షన్ హాల్‌లో డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన డాక్టర్ రాంరెడ్డి పొరసన్మానంలో ఆయన పాల్గొన్నారు. ఆయనను నేటి తరం వైద్యులు ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. డాక్టర్ రాంరెడ్డి సేవలకు సంబంధించిన పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి, సంగీత అకాడమి మాజీ చైర్మెన్ శివకుమార్, మాజీ సర్పంచ్ రేణుక, డాక్టర్లు శ్రీధర్‌రెడ్డి, సుజిత్‌కుమార్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు నటరాజ్, దత్తు, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థికి అభినందన



స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రంలోని మైనార్టీ ఒకేషనల్ జూనియర్ కళాశాల బాలురు-3 విద్యార్థి సబావత్ అజయ్ ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 981 మార్కులు సాధించిన సందర్భంగా రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్ ఇసాక్ అభినందించారు. గురుకుల ఒకేషనల్ కళాశాలను శనివారం సందర్శించి విద్యార్థిని సన్మానించారు. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రీజినల్ లెవల్ కోఆర్డినేటర్ ఖాజా బాహుద్దీన్, విజిలెన్స్ ఆఫీసర్లు జమీర్‌ఖాన్, మహమూద్, ఆలం ఖాన్, కళాశాల ప్రిన్సిపాల్ మహ్మద్ అబ్దుల్ సమీ, అధ్యాపకులు పాల్గొన్నారు.

సంత్ కబీర్‌దాస్ జయంతి



జడ్చర్ల టౌన్: సంత్ కబీర్‌దాస్ జయంతిని శనివారం స్థానిక బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల హిందీ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వృక్షశాస్త్ర అధ్యాపకుడు డా. సదాశివయ్య మాట్లాడుతూ కబీర్‌దాస్ సంఘసంస్కరణలను స్మరించుకోవటం, వారి బాటను అనుసరించటం నేటితరానికి అవసరమన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిన నాయకులు

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): బీఆర్‌ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి చెందుతోందని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శనివారం ఓ కార్యక్రమంలో బండ్లగేరికి చెందిన పలువురు బీజేపీ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు.

పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి

హన్వాడ: పార్టీ అభివృద్ధికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు ఎన్‌పీ వెంకటేశ్ తెలిపారు. మహాజన్ సంపర్క్ అభియాన్ యోజన కార్యక్రమంలో భాగంగా శనివారం షేక్‌పల్లిలో నిర్వహించిన బూత్‌స్థాయి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యకర్తలు చురుగ్గా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. అసెంబ్లీ కన్వీనర్ అచ్చుగట్ల అంజయ్య, జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మాచారీ హన్వాడ మండల అధ్యక్షుడు వెంకటయ్య, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

సోనామసూరి ధర రూ.2,162

దేవరకద్ర: స్థానిక మార్కెట్ యార్డులో శనివారం జరిగిన ఈనామ్ టెండర్లలో సోనామసూరి ధాన్యం ధర క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ.2,162, కనిష్ఠంగా రూ.1,889గా ధరలు నమోదు అయ్యాయి. హంసధాన్యం ధర గరిష్ఠంగా రూ.1,509గా ధర లభించింది. సీజన్ తగ్గడంతో మార్కెట్‌కు రెండు వందల బస్తాల ధాన్యం అమ్మకానికి వచ్చింది.

వైభవంగా రైతు దినోత్సవం



చిన్నచింతకుంటలో మాట్లాడుతున్న జెడ్పీచైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి

సాక్షి నెట్‌వర్క్ : జిల్లాలోని ఆయా గ్రామాలు, మండలాలు తదితర చోట్ల శనివారం దశాబ్ది వేడుకల్లో భాగంగా రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తు వ్యవసాయానికి పెద్ద పీట వేస్తుందని జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి అన్నారు. చిన్నచింతకుంట మండల పరిధిలో నిర్వహించిన రైతు దినోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వాలు వ్యవసాయాన్ని పట్టించుకోలేదన్నారు. కానీ సీఎం కేసీఆర్ ప్రాజెక్టులు, చెక్‌డ్యాంలతో నీరు, విద్యుత్, రైతుబంధు, మద్దతుధర, రైతుబీమా అంటూ ఎన్నో పథకాలతో అండగా నిలుస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ హర్షవర్ధన్‌రెడ్డి, జెడ్పీటీసీ వట్టెం రాజేశ్వరి, మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసులు, తహసీల్దార్ సువర్ణరాజు, మండల వ్యవసాయ అధికారి రాజేష్‌ఖన్న పాల్గొన్నారు.

- ఎదిరలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు గోపాల్‌యాదవ్, డీసీసీబీ వైస్ చైర్మన్ వెంకటయ్య, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సిములు, వైస్ చైర్మన్ గణేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ బ్రహ్మయ్య, అధికారులు పాల్గొన్నారు.
- జడ్చర్ల వేడుకల్లో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావు, జెడ్పీసీఈఓ జ్యోతి, ఏడీఏ అంజనేయులు, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.
- రాష్ట్ర మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మీబాయి గంగాపూర్‌లో నిర్వహించిన వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. డిప్యూటీ డైరెక్టర్ పద్మహర్ష, బాదేపల్లి మార్కెట్ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, పాల్గొన్నారు.
- కోడ్గల్‌లో జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, ఎంపీడీఓ ఉమాదేవి, సర్పంచ్ మమత పాల్గొన్నారు.
- నవాబుపేటలోని ఆయా చోట్ల జరిగిన వేడుకల్లో ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి పాల్గని మాట్లాడారు. గత పాలకులు రైతులను మోసం చేశారని అన్నారు. కేసీఆర్ మాత్రం రైతును రాజుగా మార్చారని కొనియాడారు. జెడ్పీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ నర్సింహులు, మార్కెట్ చైర్మన్ లక్ష్మయ్య, ఎంపీపీ అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.
- గండేడ్‌లో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ మాధవి, సర్పంచ్‌లు పాల్గొన్నారు.
- రాజాపూర్‌లో డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. వేడుకలకు వివిధ గగ్రామాల రైతులు ఎద్దుల బండ్లు, ట్రాక్టర్లలో తరలివచ్చారు. మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు కొప్పెరిబచ్చిరెడ్డి, ఎంపీపీసుశీల, వైస్ ఎంపీపీ మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.
- మహమ్మదాబాద్‌లో జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ మాధవి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు గిరిధర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఈశ్వర్‌గౌడ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.
- బాలానగర్ మండల పరిధిలో జరిగిన వేడుకల్లో డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ కమల, వైస్ ఎంపీపీ వెంకటచారి, కేతిరెడ్డిపల్లిలో జెడ్పీటీసీ కల్యాణి, ఆయా క్లస్టర్ల ఏఈఓలు, ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.
- మిడ్జిల్ పరిధిలో ఎంపీపీ సుదర్శన్, జెడ్పీటీసీ శశిరేఖ, తహసీల్దార్ రాజీవ్‌రెడ్డి, ఎంపీడీఓ సాయిలక్ష్మి, ఎంపీఓ అనురాధ తదితరులు పాల్గొన్నారు.
- భూత్పూర్‌లో ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్ గౌడ్, తహసీల్దార్ చెన్నకిష్టన్న, ఏఓ మురళీధర్, ఏఈఓలు హర్ష, శంకర్, హన్మంతు, ప్రదీప్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.
- అడ్డాకుల, మూసాపేట మండలాల్లో జిల్లా అటవీశాఖ అధికారి సత్యనారాయణ, ఎంపీపీలు నాగార్జున్‌రెడ్డి, కళావతి, జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి, విండో అధ్యక్షులు జితేందర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, ఏఓలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.
- మాచన్‌పల్లిలో నిర్వహించిన వేడుకల్లో సర్పంచ్ మల్లికార్జున్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రాజేశ్వర్‌రెడ్డి, ఎంపీడీఓ జ్యోతి, రైతు సంఘం అధ్యక్షుడు దామోదర్ రెడ్డి, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి వై.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.
- హన్వాడ మండలంలోని వేపూర్‌లో రైతు సమితి అధ్యక్షుడు కృష్ణార్జున్, సర్పంచ్‌లు సత్యమ్మ, గోవిందమ్మ, ఎంపీటీసీ వెంకట్రాములు, అచ్చన్న, కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.
- కోయిల్‌కొండలో ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు రాజేంద్రప్రసాద్‌గౌడ్, ఎంపీపీ శశికళ, జెడ్పీటీసీ విజయ్‌భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గంగాపూర్‌లో..



కేతిరెడ్డిపల్లిలో..



గండేడ్ రైతువేదికలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి



నవాబుపేటలో మాట్లాడుతున్న ఎంపీ శ్రీనివాస్‌రెడ్డి



నసరుల్లాబాద్‌లో ఎద్దులబండిపై ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



ఎదిరలో రైతులతో కలిసి ప్రజాప్రతినిధులు, అధికారులు ర్యాలీ



అడ్డాకులలో రైతు దినోత్సవ ర్యాలీ



కొల్లూర్‌లో ఎద్దుల బండిపై ప్రజాప్రతినిధులు, అధికారులు



పెద్దరేవల్లిలో ఎద్దుల బండిపై వెళ్తున్న వైస్ ఎంపీపీ వెంకటచారి



కొత్తూర్‌లో..



మాచన్‌పల్లిలో..



భూత్పూర్‌లో..



మూసాపేటలో..



రాజాపూర్‌లో ఎద్దుల బండిపై వస్తున్న నాయకులు

వ్యవసాయానికి పెరిగిన వనరులు



దోకూర్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ రవి నాయక్

దేవరకద్ర: వ్యవసాయ రంగానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు రైతులకు కావలిసిన అన్ని వనరులను కల్పించడం వల్ల సాగు విస్తీర్ణం పెరిగిందని జిల్లా కలెక్టర్ రవి నాయక్ అన్నారు. శనివారం డోకూర్‌లో రైతుదినోత్సవం పాల్గొని ప్రసంగించారు. మిషన్ కాకతీయతో నీటి వనరులు పెరిగాయన్నారు. ప్రభుత్వం 24 గంటల విద్యుత్, రైతుబంధు ఇస్తోందన్నారు. జిల్లా వ్యాప్తంగా 2,19,844 మందికి రూ. 1917 కోట్లు రైతుబంధు కింద ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, ఎంపీపీ రమాదేవి, సింగిల్ విండో చైర్మన్ నరేందర్‌రెడ్డి, తహసీల్దార్ జ్యోతి, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఏఓ రాజేందర్ అగర్వాల్, మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు జట్టి నర్సింహారెడ్డి, ఈఓ సీత్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు బాదేపల్లి విద్యార్థినులు



జడ్చర్ల టౌన్: మంచిర్యాల జిల్లాలో ఈనెల 5నుంచి నిర్వహించనున్న రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో పాల్గొనే జిల్లా జట్టుకు బాదేపల్లి జెడ్పీహైస్కూల్‌కు చెందిన విద్యార్థినులు ఎంపికయ్యారు. సురేఖ, అఖిల, గాయత్రి, దివ్య, శిరీష, సంధ్య ఉన్నారని పీఈటీలు రామ్‌కల్యాణ్, మోయిన్‌లు తెలిపారు.

విద్యుత్‌సరఫరాకు అంతరాయం



జడ్చర్ల టౌన్: పట్టణంలో శనివారం మధ్యాహ్నం కురిసిన వర్షం, ఈదురు గాలుల వల్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. పలుచోట్ల చెట్లకొమ్మలు తెగి విద్యుత్ తీగలపై పడ్డాయి. కాగా సిబ్బంది వాటిని తొలగించి సరఫరాను పునరుద్ధరించారు. పలుచోట్ల కాసారాలు కాలిపోవటంతో కొత్తవి అమర్చారు.

జడ్చర్ల: పట్టణంలో ఆకస్మికంగా ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. దీంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. రోడ్లపై ఆరబోసిన ధాన్యం సైతం తడిసిపోసింది.

'రుణమాఫీ ఎందుకు చేయలేదు'

జడ్చర్ల టౌన్: దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామంటున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ ఎందుకు చేయలేదో స్పష్టం చేయాల్సిన అవసరం ఉందని బీజేపి కిసాన్‌మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతులను అన్నిరకాలుగా ఆదుకుంటున్నామని చెబుతూ మోసం చేస్తున్నారని అన్నారు. కిసాన్‌మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బూజూరు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాసులు, భానుప్రతాప్, జిల్లా అధికారప్రతినిధి బుక్కనవీన్ పాల్గొన్నారు.

రైలు ప్రమాద మృతులకు నివాళి

మిడ్జిల్: ఒరిస్సా రైలు ప్రమాదంలో మరణించిన వారికి శనివారం రాత్రి మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. జిల్లా ఉపాధ్యక్షుడు రాజేశ్వర్, నాయకులు తిరుపతి, లాలు, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్: మండల కేంద్రంలో యువత కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి నివాళి అర్పించారు. మహేష్ రమేష్, శ్రీనివాస్, వెంకటేష్, నర్సింహులు తదతరులు పాల్గొన్నారు.



ప్రభుత్వం నిర్ణయించిన ధరకే ఎరువులు

నవాబుపేట: రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరకే ఎరువులు అందిస్తున్నట్లు రైతు ఉత్పత్తిదారుల సంఘం పేర్కొంది. సంఘం సర్వసభ్య సమావేశం గురుకుంట శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు రాములు, నర్సింహులు, హరికృష్ణ మాట్లాడారు. రైతులకు సాగుకు సంబంధించిన సూచనలు సంఘం ద్వారా ఇస్తున్నామన్నారు. పాల ఉత్పత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాజ్‌కుమార్, నర్సింహులు, సదాశివరెడ్డి, ప్రతాప్, అంతయ్య, రాములు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక సీఎంను కలిసిన నాయకులు



దేవరకద్ర: కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధిరామయ్యను శనివారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాటం ప్రదీప్ కుమార్‌గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భగా కాంగ్రెస్ తరుపున ప్రదీప్‌గౌడ్ ప్రచారం నిర్వహించారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన నేపథ్యంలో ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు.

ముగిసిన చిల్డ్రన్స్ రిట్రీట్



స్టేషన్ మహబూబ్‌నగర్: జీసస్ పవర్ అపోస్థలిక్ మినిస్ట్రీస్, దాసరి సోదరుల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న చిల్డ్రన్స్ రిట్రీట్ కార్యక్రమం శనివారం ముగిసింది. చివరి రోజు తణుకు చెందిన జాన్‌సన్ ధార్మిక సందేశం ఇచ్చారు. సృష్టికర్త అయిన దేవుడు అందరిని సమానంగా చూస్తాడని తెలిపారు. అనంతరం గుంటూర్‌కు చెందిన పాస్టర్ సాదు సుందర్‌సింగ్, జంగారెడ్డిగూడెంకు చెందిన ఏఆర్.పాల్‌సన్ చిన్నారులనుద్దేశించి సందేశాలు ఇచ్చారు. చివరి రోజు చిన్నారులకు బైబిల్ కథలు, దేవుని పాటలు, మ్యాజిక్‌షో, బైబిల్ క్విజ్, కంఠతా వ్యాఖ్యలు, పప్పెట్‌షో, పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ఉమ్మడి జిల్లాల నుంచి దాదాపు 400మందికిపైగా చిన్నారులు హాజర్యయ్యారు. నిర్వాహకులు దాసరి సుందర్, దాసరి ప్రసాద్, దాసరి సామ్యేల్, కిరణ్, ప్రభాకర్, బెంజెమెన్, మెల్కిసెదెక్, రాజు, టోని, గుర్రం అశోక్‌కుమార్, అభి, మధు తదితరులు పాల్గొన్నారు.

ఇంధన పొదుపు అవసరం

జడ్చర్ల టౌన్: భావితరాలకోసం ఇంధన పొదుపు సాధన చేయాలని మున్సిపల్ కమిషనర్ మహమూద్‌షేక్ పిలుపునిచ్చారు. శనివారం రాష్ట్ర పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ లిమిటెడ్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని ఆర్‌పీలు, ఓబీలు, మహిళాసంఘ సభ్యులకు ఇంధన పొదుపు, సోలార్ ఎనర్జీపై అవగాహన కల్పించారు. విద్యుత్, ఇంధనం తప్పనిసరిగా పొదుపు చేయాలని, తద్వారా భావితరాలకు మేలు చేసిన వారమవుతామన్నారు. అవసరమైన సమయాల్లో మినహా లైట్లు, ఫ్యాన్లు ఆర్పివేసుకోవాలని, ప్రయాణాలు చేసే సమయంలో రెడ్‌లైన్ పడిన సమయంలో వాహనం ఆపి ఉంచాలన్నారు. అలాగే సోలార్ ఎనర్జి వినియోగంపై దృష్టిసారించాలన్నారు. అవకాశం ఉన్న ప్రతిసారీ పొదుపు సాధన చేయాలన్నారు. సమావేశంలో సంస్థ ప్రతినిధులు సత్యనారాయణ, శివకుమార్ పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న కమిషనర్

ఉత్సాహంగా యోగా శిక్షణా



మహబూబ్‌నగర్ క్రీడలు: శ్రీహనుమాన్ కరాటే, యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ బేసిక్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నారు. అసోసియేషన్ ఫౌండర్, సీనియర్ మాస్టర్ కె.వెంకటేశ్ శిక్షణ అందజేస్తున్నారు. చిన్నారులకు వివిధ ఆసనాలు నేర్పిస్తున్నారు. నిత్యం కరాటేతో పాటు యోగా సాధన చేయాలని సూచించారు. తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ ఏడాది నిర్వహిస్తున్న శిబిరం ముగింపు కార్యక్రమాన్ని ఈనెల 11న నిర్వహిస్తామని తెలిపారు. శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తామని పేర్కొన్నారు.

'ఏం చేశారని దశాబ్ది వేడుకలు'

మహమ్మదాబాద్: రాష్ట్రం సాధించుకున్న పదేళ్లలో ఏం చేశారని దశాబ్ది ఉత్సవాలు చేస్తున్నారని పలువురు రైతులు నాయకులు, అధికారులను నిలదీశారు. ఉత్సవాల్లో భాగంగా శనివారం నంచర్ల రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయా గ్రామాల నుంచి రైతులు హాజరయ్యారు. సమావేశం ప్రారంభం కాగానే రైతులు ఒక్కసారిగా లేచి రసాభాసగా మార్చారు. ధాన్యం కొనుగోలులో మోసపోతున్న అడిగేవారే లేరన్నారు. రాయితీ పరికరాలు ఇవ్వడం లేదన్నారు. ధరణిపేరుతో ఇబ్బందులుకు గురిచేస్తున్నారని వాపోయారు. దీంతో రైతులు, నాయకుల మధ్య వాగ్వివాదం సాగింది. కొందరు నాయకులు ఖాతాల్లో పడ్డ రైతుబంధు వాపసు ఇవ్వాలని అనడంతో వారు మరింత ఆగ్రహించారు. చివరకు ఎమ్మెల్యే సమావేశానికి రాకపోవడంతో భోజనంచేసి కార్యకర్తలు, రైతులు అక్కడి నుంచి వెళ్లిపోయారు.

సీసీరోడ్డు వేయాలంటూ ధర్నా

హన్వాడ: టంకరలో దళితవాడకు సీసీరోడ్డు వేయాలంటూ కేవీపీఎస్ ఆధ్వర్యంలో శనివారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. జిల్లా కార్యదర్శి కుర్మయ్య మాట్లాడుతూ టంకరలో పశువుల దవాఖాన నుంచి ఆంజనేయస్వామి ఆలయం వరకు సీసీరోడ్డు వేయాలని కోరారు. రోడ్డు లేకపోవడంతో వర్షాకాలంలో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. అదేవిధంగా గుడిమల్కాపూర్‌లో 20 సంవత్సరాల క్రితం 20మంది దళిత కుటుంబాలకు ఇల్లు నిర్మించుకునేందుకు ఎకరా స్థలం కేటాయించారని దానిని పెత్తందారులు తిరిగి కబ్జా చేసుకున్నారని ఆరోపించారు. వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. నాయినోనిపల్లి దళితుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఈ మేరకు అధికారులకు వినతిపత్రం అందించారు. మండల నాయకులు బుచ్చన్న, ఎల్లప్ప, సహదేవ్, పెంటయ్య, చిన్నప్ప, రుక్కయ్య, పద్మమ్మ, చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ కలెక్టర్‌గా ప్రేమ్‌రాజ్

కోయిల్‌కొండ: మండల తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రేమ్‌రాజ్‌కు డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి లభించింది. రాష్ట్ర ప్రభుత్వం 19 మంది తహసీల్దార్‌లకు పదోన్నతి కల్పించడంతో ప్రేమ్‌రాజ్‌కు అవకాశం దక్కింది. దీంతో ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

మినీ ట్యాంకుబండ్ వద్ద మంత్రి సమీక్ష

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: జిల్లా కేంద్రంలోని పెద్ద చెరువు వద్ద మినీ ట్యాంక్‌బండ్ మధ్యలో ఉన్న ఐలాండ్ పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడల శాఖ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ ఆదేశించారు. శనివారం అక్కడే కలెక్టర్ జి.రవినాయక్‌తో కలిసి ఇరిగేషన్, టూరిజం, ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి.ప్రదీప్‌కుమార్ పాల్గొన్నారు.